క్లుప్తంగా

సన్మానం



నర్సంపేట : తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కౌన్సిల్ డైరెక్టర్‌గా నియమితులైన గోసుల శ్రీనివాస్‌యాదవ్ మొదటి సారి వరంగల్‌కు విచ్చేశారు. ఈ సందర్భంగా అఖిల భారత మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్, బీసీ కులాల ఐక్య వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిరాజ్‌యాదవ్, గొల్ల కురుమ యూత్ రాష్ట్ర అధ్యక్షుడు, బీసీ కులాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు ఆబోతు రాజుయాదవ్, శ్రీనివాస్‌యాదవ్‌ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్య వేదిక జిల్లా నాయకుడు సంగినేని ప్రశాంత్, యువజన సంఘాల సమాఖ్య జిల్లా ఆర్గనైజర్ దాస రాజేష్, డివిజన్ నాయకుడు గట్ల ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



చెన్నారావుపేట : మండలంలోని లింగాపురం గ్రామంలో సీఎస్‌సీ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా లివర్ ఫంక్షనింగ్ టెస్ట్, హైపటైటీస్‌లతో పాటు పలు రకాల పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ తప్పెట రమేష్ మాట్లాడుతూ.. గ్రామంలో లేబర్ కార్డులు ఉన్న ప్రతీ ఒక్కరికి ఉచితంగా బీపీ, షుగర్ వ్యాధులకు పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ మానస, డీఎం దయాకర్, డీసీ సందీప్, సీసీ రమేష్, ల్యాబ్ టెక్నీషియన్ ప్రభాకర్, ప్రశాంత్, మధు, సౌజన్య, రాములు ఉన్నారు.

బీఆర్‌ఎస్ గ్రామశాఖ కమిటీ

దుగ్గొండి : మండలంలోని నారాయణతండా గ్రామంలో బీఆర్‌ఎస్ గ్రామశాఖ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వాంకుడోత్ సమ్మయ్య, ఉపాధ్యక్షుడిగా కొలుగూరి సాగర్, ప్రధాన కార్యదర్శిగా అజ్మీరా నారాయణ, కార్యదర్శిగా వాంకుడోత్ రాజు, కోశాధికారిగా కొర్ర జవహర్, సభ్యులుగా కొలుగూరి సూరయ్య, బానోత్ భోజ్యా, వాంకుడోత్ హర్ష, అజ్మీరా శివరాం, భూక్యా పూల్‌సింగ్, అజ్మీరా బద్దు, లింగంపల్లి ఉప్పలయ్య, కొర్ర నర్సు ఎన్నికయ్యారు.

ఆర్థిక సాయం



చెన్నారావుపేట : మండలంలోని జల్లి గ్రామానికి చెందిన ఎండీ సర్వర్ తండ్రి యాకూబ్ అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా సర్వర్‌తో కలిసి చదివిన 2005–2006 బ్యాచ్ పదో తరగతి మిత్రులు ఆదివారం రూ.6,500 ఆర్థిక సాయం అందించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో జక్క అశోక్, ముత్యాల సురేష్, చాగంటి శివకోటి, రూపిక శ్రావణ్‌కుమార్, చీకటి రాజశేఖర్, కాసాని స్వామి, ఓరుగంటి అశోక్, గంధం అరవింద్, మురళి ఉన్నారు.

స్నేహితుడి కుటుంబానికి..



రాయపర్తి : మండలంలోని పెర్కవేడు గ్రామానికి చెందిన అబ్బోజు హయగ్రీవాచారి మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను తోటి స్నేహితులు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా స్నేహితులు రూ.8,216లు ఆర్థిక సాయం, 2క్వింటాళ్ల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో కొమ్ము శ్రీనివాస్, బొల్లం రాజు, పూర్ణచారి తదితరులు పాల్గొన్నారు.

శ్రామిక వర్గ రాజ్యస్థాపనకు పోరాడాలి

ఐనవోలు : శ్రామిక వర్గ రాజ్య స్థాపనకు ప్రతీ ఒక్కరు పోరాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి చుక్కయ్య తెలిపారు. ఆదివారం మండలంలోని వెంకటాపురంలో సీపీఎం మండల స్థాయి శిక్షణ తరగతులు ప్రిన్సిపాల్ బండి పర్వతాలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన చుక్కయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తోందన్నారు. దళితులకు మూడెకరాల భూమి, రైతుబంధు, ఇండ్లులేని పేదలకు ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కాడబోయిన లింగయ్య, కె.నారాయణరెడ్డి, ఉప్పలయ్య, మహేందర్, సంపత్, ఉప్పలయ్య, శంకర్‌రెడ్డి, కవిత, నర్సయ్య, యాకయ్య, సలీం రాజు, శరణ్య, రాధిక, నరేష్, పోచమ్మ, సృజన, బాబురావు, మహేందర్, కుమారస్వామి, మాదాసి అపర్ణ, సుష్మ, పుష్ప, సోని తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి: జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



ఖానాపురం: నివాళులర్పిస్తున్న ఎంపీపీ ప్రకాశ్‌రావు తదితరులు



నర్సంపేట: పూలమాల వేసి నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్, కమిషనర్



జయశంకర్ అడుగు జాడల్లో నడవాలి

తెలంగాణకు దశదిశ నిర్దేశించిన ఆచార్య జయశంకర్ అడుగు జాడల్లో ప్రతీ ఒక్కరు పయనించి బంగారు తెలంగాణ సాధనకు కృషి చేయాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమకారుడు, ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను జిల్లావ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్ర పటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

\- సాక్షి నెట్‌వర్క్



నర్సంపేట: జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విశ్వకర్మ పట్టణ కమిటీ బాధ్యులు



నెక్కొండ: జయశంకర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు



సంగెం: నివాళులర్పిస్తున్న బాబు, అధికారులు



ఖానాపురం: పూలమాల వేస్తున్న సర్పంచ్ శ్రుతి



దుగ్గొండి: ఎంపీడీఓ కార్యాలయంలో..



నర్సంపేట రూరల్: నివాళులర్పిస్తున్న ఎంపీపీ

బాధిత కుటుంబానికి పరామర్శ



సంగెం : మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త రావిపాటి వెంకటేశ్వర్‌రావును వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ ఆదివారం పరామర్శించారు. ఇటీవల వెంకటేశ్వర్‌రావు తల్లి నాగేంద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. కార్యక్రమంలో గోపాల నవీన్‌రాజ్, అలువాల రాజ్‌కుమార్, కత్తి రమేష్, సాయన్న పాల్గొన్నారు.

మంద కృష్ణమాదిగ పరామర్శ

రావిపాటి వెంకటేశ్వర్‌రావును ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ పరామర్శించారు. ఆయన వెంట మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గుండేటి బాబు, కట్ల రాజశేఖర్, చింతల రమేష్, మంద వర్ధన్, నాయకులు పాల్గొన్నారు.

శంకుస్థాపన

పర్వతగిరి : మండలంలోని వడ్లకొండలో మజిలీస్ తహఫుజె కత్మేను ఋవ్వత్ వరంగల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నూతన మసీదు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ మేరకు ముఖ్య అతిథులుగా ట్రస్ట్ బాధ్యులు హజరత్ మౌలానా సయ్యద్, అయుబ్ ఖాసీం, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ సర్వర్, మైనార్టీ మండల అధ్యక్షుడు మహ్మద్ అబ్జల్, నాయకులు గౌస్‌పాషాలు హాజరై ముగ్గు పోసి నిర్మాణ పనులను చేపట్టారు. పతంగి ఉప్పలయ్య, బొంపల్లి స్వామిరావు, వెలందాసు వెంకన్న, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చుండూరు మృతులకు నివాళి



నివాళులర్పిస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

నర్సంపేట : దళిత, ప్రజాస్వామిక విద్యార్థి సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం చుండూరు మృత వీరులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కల్లెపల్లి ప్రణయ్‌దీప్ మాట్లాడుతూ.. 1991 ఆగస్టు 6న గుంటూరు జిల్లా చుండూరు గ్రామంలో అగ్రవర్ణాల వారు దళితవాడపై దాడి చేసి వేట కొడవళ్లు, గొడ్డళ్లు, బరిసెలతో దళితులను వెంటాడి వేటాడి చంపారన్నారు. దళితులపై హత్యాకాండను దళితులందరు ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సందీప్, సీఐటీయూ పట్టణ కార్యదర్శి గడ్డమీది బాలకృష్ణ, వీహెచ్‌పీఎస్ అధ్యక్షుడు బాబురాజు యాదవ్, ఎంసీపీఐ(యూ) మండల కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, దామర సుధాకర్, శ్రీకాంత్, రవి, సదానందం, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్నేహితుల దినోత్సవం



నర్సంపేట: ఫ్రెండ్‌షిప్ డే బాండ్లు కట్టుకుని శుభాకాంక్షలు తెలుపుకుంటున్న మహిళలు



ప్రిన్సిపాల్‌కు బాండ్ కడుతున్న విద్యార్థులు



ఖానాపురం: స్నేహితుల దినోత్సవంలో యువత

నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని పాకాల మహిళా బ్యాంకులో అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి ఆధ్వర్యంలో ఆదివారం స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఫ్రెండ్‌షిప్ బాండ్లు కట్టి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం డివిజన్‌లోని వివిధ వర్గాలకు చెందిన మహిళలంతా ఒక చోట చేరి వేడుక చేసుకుంటామన్నారు. కష్టసుఖాల్లో తోడు ఉండేది ఒక స్నేహితులు మాత్రమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఇమ్మడి పద్మ, గొర్రె రాధ, గండు శ్రీదేవి, తక్కళ్లపల్లి ఉమా, ప్రసన్న, కీసరి విజయ, పాలడుగుల అనిత, పూజారి హేమ, ఎర్ర హేమ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురంలో..

ఖానాపురం : స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆదివారం ఖానాపురం మండలంలోని ఆయా గ్రామాల్లో స్నేహితులు, యువకులు ఘనంగా నిర్వహించారు. ఒకరికొకరు బాండ్‌లు కట్టుకున్నారు.

చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా వాట్సప్‌ల ద్వారా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చేతులకు ఫ్రెండ్‌షిప్ బాండ్ కట్టుకున్నారు. సిద్ధార్థ హైస్కూల్ ప్రిన్సిపాల్‌కు విద్యార్థులు ఫ్రెండ్‌షిప్ బాండ్ కట్టి శుభాకాంక్షలు తెలిపారు

ఉద్యమ అడ్డా.. గిర్నిబావి గడ్డ



గద్దర్‌తో మాట్లాడుతున్న బందెల సదానందం

దుగ్గొండి: తెలంగాణ ఉద్యమ కాలంలో తెలంగాణ సామాజిక సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో 2007 ఏప్రిల్ 23న గిర్నిబావిలో పెద్ద ఎత్తున సభ నిర్వహించారు. ఈ సభలో సాంస్కృతిక వేదిక జిల్లా అధ్యక్షుడు బందెల సదానందం, ఎలగొండ రాములు, ఇంద్రసేనారెడ్డి, ఉద్యమకారులు ఆరె జైపాల్‌రెడ్డి, పొన్నం మొగిలి, ఊరటి రవిలతో ప్రత్యేకంగా గద్దర్ మాట్లాడి అభినందించారు. గద్దర్ మృతితో 16 ఏళ్ల క్రితం తమతో మాట్లాడిన మాటలను వారు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి ఊదిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ అంత్యక్రియలను ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో నిర్వహించి నివాళులర్పించాలని పలువురు కోరుతున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఖానాపురం : మండల కేంద్రంలోని హైస్కూల్ ఆవరణలో పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పాఠశాలలో చదివే రోజులను గుర్తు చేసుకున్నారు. ఒకరికొకరు తమ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో 1990–91 సంవత్సరంలో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు కలుసుకోని ఆనందంగా గడిపారు. ఈ సమ్మేళనంలో ఉపాధ్యాయులు ఉప్పలయ్య, భద్రయ్య, సాయన్న, శంకరయ్య, పూర్వ విద్యార్థులు పోలోజు శంకర్, అశోక్, సుధాకర్, రాఘవులు, సాంబయ్య, శ్రీను, లక్ష్మీనారాయణ, రాము, మేరుగు గంగాధర్, సిరిపోతుల వీరస్వామి, రవి, మేడిద కుమార్, వరదయ్య, మాధవరావు, నర్సయ్య, మల్లయ్య, గంగ్రత్ భిక్షపతి, దేవేందర్, ఏకాంతం, వీరస్వామి, పద్మ, సదాలక్ష్మి, సరస్వతి, గౌసియా, లక్ష్మీపార్వతి, తదితరులు పాల్గొన్నారు.

‘అభివృద్ధిని అడ్డుకున్న చరిత్ర దొంతిదే’


నల్లబెల్లి : నర్సంపేట నియోజకవర్గంలో అభివృద్ధిని అడ్డుకున్న చరిత్ర మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దేనని బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాధవరెడ్డి ఎమ్మెల్యేగా కొనసాగిన సమయంలో నియోజకవర్గానికి మంజూరైన డబుల్ బెడ్రూం ఇల్లు, బీటీ రోడ్ల నిర్మాణ పనులను అడ్డుకున్న చరిత్ర మాధవరెడ్డికి ఉందని గుర్తు చేశారు. ఈ విషయాలపై బీఆర్‌ఎస్ పార్టీ బహిరంగ చర్చకు సిద్ధంగా ఉందని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో నాయకులు బానోత్ సారంగపాణి, కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, గందె శ్రీనివాస్ గుప్త, నానబోయిన రాజారాం, ఇంగ్లే శివాజీ, మామిండ్ల మోహన్ రెడ్డి, ఊరటి అమరేందర్, క్యాతం శ్రీనివాస్, పాండవుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మోకాళ్లపై నిల్చొని జీపీ కార్మికుల సమ్మె



రాయపర్తి : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జీపీ కార్మికులు ఆదివారం మోకాళ్లపై నిల్చొని జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె విరమించబోమని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గూడెల్లి ఉప్పలయ్య తేల్చి చెప్పారు. మండల అధ్యక్షుడు లక్ష్మణ్, ఉపేందర్, రత్నాకర్, కుమార్, రమేష్, రాజ్, పద్మ, సాయమ్మ, పూలమ్మ పాల్గొన్నారు.

వైభవంగా బోనాలు



సంగెం : తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ఆదివారం మొండ్రాయి గ్రామంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో వైభవంగా నిర్వహించారు. గ్రామ దేవత పోశమ్మతల్లికి నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించారు. తమ పాడిపంటలు వృద్ధి చెంది గ్రామస్తులంతా పిల్లపాపలతో చల్లంగా చూడాలని వేడుకున్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

పరకాల : బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 8న హనుమకొండలోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో నిర్వహించ తలపెట్టిన విద్యార్థి గర్జన సభను విజయవంతం చేయాలని బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒంటేరు చక్రి పిలుపునిచ్చారు. పరకాల అమరధామంలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పసుల వినయ్ ఆధ్వర్యంలో విద్యార్థి గర్జన సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు.

ప్రత్యేక కార్పొరేషన్ హర్షణీయం



ఉద్యమకారులను సన్మానిస్తున్న కృష్ణచైతన్య

చెన్నారావుపేట : తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయమని బీఆర్‌ఎస్ మండల నాయకుడు కంది కృష్ణా చైతన్యరెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ రఫీ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఉద్యమకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుతో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం 40 మంది ఉద్యమకారులను సన్మానించారు. అనంతనరం ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, బాల్నె వెంకన్న, బుర్రి తిరుపతి, వీరారెడ్డి, జక్క అశోక్, సర్పంచ్ కుండె మల్లయ్య, అనుముల కుమారస్వామి, కడారి సాయిలు, వీరాసింగ్, పుప్పాల రజిత, తదితరులు ఉన్నారు.

‘నెరవేరని జయశంకర్ ఆశయం’



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నర్సంపేట : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించి తొమ్మిదేళ్లు గడిచిన ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు నెరవేరలేదని నర్సంపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు పట్టణంలో మీ ఇంటికి..మన కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం బీఎస్‌ఎన్‌ఎల్ టవర్ ఏరియాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే పథకాలను వివరించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ.. తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ కోరుకున్న తెలంగాణ సిద్ధించలేదని, వారు నేడు బతికి ఉంటే కంటతడి పెట్టే వారని అన్నారు. 1,250 మంది విద్యార్థులు, ఉద్యమకారులు ఆత్మబలిదానం చేసుకుంటే చలించి పోయిన సోనియాగాంధీ మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు సహకరించాలని శాసనసభలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరవలసి రావడం తెలంగాణ ప్రజల దౌర్భాగ్యం అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో దొంతి మాధవరెడ్డికి మద్దతు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో దండెం రతన్‌కుమార్, వేముల సారంగం గౌడ్, నాంపల్లి వెంకటేశ్వర్లు, కోయ శ్రీనివాస్, తొగరు దేవేందర్, కార్తీక్, సాయిపటేల్, దేశి సందీప్, రాసమల్ల బాబు పాల్గొన్నారు.

ఉద్యమంలో గద్దర్ పాత్ర వెలకట్టలేనిది



నర్సంపేట: అమరవీరుల స్తూపం వద్ద గద్దర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



నల్లబెల్లిలో..

నర్సంపేట : గద్దర్ మృతి పట్ల పలువురు నివాళులర్పించారు. ఈ మేరకు పట్టణంలో దళిత విద్యార్థి నాయకులు గద్దర్ చిత్ర పటం వద్ద మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా దళిత రత్న, మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కల్లెపల్లి ప్రణయ్‌దీప్, ఏబీఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం కోసం గద్దర్ కీలక భూమిక పోషించారన్నారు. అలాగే అమరవీరుల స్తూపం వద్ద పలువురు నాయకులు గద్దర్ చిత్రం పటానికి నివాళులర్పించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా కో ఆర్డినేటర్ తాళ్ల సునీల్, నర్సంపేట కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ సంతాపం వ్యక్తం చేశారు.


ఘన నివాళి

నల్లబెల్లి : ప్రజా గాయకుడు గద్దర్ చికిత్స పొందుతూ మృతి చెందగా మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం గద్దర్ చిత్రపటానికి ప్రజా సంఘాల నాయకుడు బొట్ల నరేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పైడి, రాజు, మొగిలి, సమ్మయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండలో..

నెక్కొండ : నెక్కొండ: జననాట్య మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రజా గాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు గద్దర్ ఆకస్మిక మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలో నెక్కొండ గ్రామీణ హితకారిణి సేవా సంఘం అధ్యక్షుడు గటిక మల్లయ్య అత్యవసర సమావేశంలో గద్దర్‌కు నివాళులలర్పించారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర వెలకట్టలేనిదని ఆయన కొనియాడారు. ఈ సమావేశంలో ఆ సంఘం ప్రతినిధులు ఈదునూరి యాకయ్య, చిదురాల సత్యనారాయణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ‘పెద్ది’ జన్మదిన వేడుకలు



నర్సంపేట/ ఖానాపురం /దుగ్గొండి / నెక్కొండ/ నల్లబెల్లి: నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి జన్మదిన వేడుకలను క్యాంపు కార్యాలయంలో జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సమక్షంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు రక్తదానం చేసి వంద యూనిట్ల రక్తాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అలాగే ఆయా మండల కేంద్రాల్లోను పెద్ది జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.